విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సమ్మె నోటీసు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు ఆత్మకూరు గ్రామంలోని సచివాలయం, బ్యాంకులు, తపాలా శాఖ, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక సంస్థలకు సమ్మె నోటీసులు అందజేశారు. నోటీసులు అందజేసిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఎం సీనియర్ నాయకులు పకీరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పెదకాకాని : డ్రైవర్‌లందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ చలక్ ఏక్తా మహా మంచు వ్యవస్థాప కులు షేక్ హబీబ్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆటోనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాల భారతదేశంలో డ్రైవర్ బానిసత్వంగా బతుకుతున్నారని, ప్రతి డైవర్ కూడా ప్రజల అవసరాల కోసం ఉపయోగపడుతున్నాడు తప్ప డ్రైవర్లకు ఎవరు ఉపయోగపడటం లేదన్నారు. డ్రైవర్లపై దాడులు జరుగుతున్న ఎవరు పట్టించుకోవట్లేదని అందుకని కేంద్ర ప్రభుత్వం డ్రైవర్‌ని ఎవరైనా దూషించిన వారిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉండాలని ఆ విధంగా ఒక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6న నేతాజీ సుభాష్ చంద్రబోస్ డ్రైవర్ చనిపోయిన రోజున డ్రైవర్స్ డేగా ప్రకటించాలని డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ప్రెసిడెంట్ హబీబ్ భాషా, వైస్ ప్రెసిడెంట్ చిన్నాబత్తిని చెన్నయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ లతీష్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో గంజికి నీరాజనాలు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను మంగళగిరి పట్టణంలో గడపగడపకు తీసుకెళుతున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి హారతులతో జననీరాజనాలు అందుకుంటున్నారు. గంజి చిరంజీవి చేపట్టిన గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమం మంగళవారం 19వ వార్డు కుప్పరావు కాలనీ 8వ లైన్ నుంచి ప్రారంభించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించుకొని గడపగడపకు వెళుతూ ప్రజల మద్దతు కోరారు. మహిళలు హారతులతో స్వాగతించారు. గడపగడపలోను ప్రతి గుండెలో దేవుడై నిలిచిన జగన్‌మోహన్ రెడ్డిని, స్థానికంగా అందరితో కలివిడిగా ఉండే చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్థానిక ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర-మంగళగిరి : షరాఫ్ బజార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌కి గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ధన్యవాదాలు తెలియజేశారు. స్వర్ణకారులు వృత్తి కోల్పోయి అప్పుల పాలై చాలామంది ఆత్మహత్య చేసుకున్న ఈ తరుణంలో స్వర్ణకారుల సమస్యలపై గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తూ చివరికి నిరాహార దీక్షలు చేసిన కూడా గత ప్రభుత్వాలు స్పందించలేదని ముఖ్యమంత్రి జగన్ ఈ విషయంపై స్పందించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తద్వారా స్వర్ణకారుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ విజయ సాయి రెడ్డి, ఎమ్మెల్సీ హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, మాజీ శాసనసభ్యురాలు కాండ్రు కమల, చిల్లపల్లి మోహన్ రావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి గిరి, ఆకురాతి రాజేష్, మంద్రు సత్య నారాయణ, దామర్ల నారాయణ, ఎర్రాకుల సురేష్, ఎస్‌కే శీను, నరేంద్ర, యోగి, మునగపాటి రఘు, నందం శివాజీ, ఇబ్రహీం, తిరువీధుల కిరణ్, అలా శివాజీ, గుంటూరు పట్టణ అధ్యక్షులు విజయభాస్కర్, స్వర్ణకార వృత్తిదారులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు ఆర్థిక సహకారంతో మంగళవారం వడ్డేశ్వరం, రాధా రంగానగర్‌లోని చిరు వ్యాపారులకు 3 తోపుడు బండ్లు, 1 టిఫిన్ బండి, నలుగురు నిరుపేదలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారాలు, పేదలు నారా లోకేష్‌కి కాట్రగడ్డ మధుసూదన్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి కోటయ్య(బాబు), మద్దినేని సుబ్రమణ్యం, వడ్డేశ్వరం అబ్రహం, జోరుగా దాసు, కామినేని మౌనిక, షేక్ నాగూర్ వలి, కామినేని సాంబశివరావు, షేక్ కరీమా, ఎర్రంశెట్టి గణేష్, షేక్ నాగూర్(కొట్టు), వంగూరి వెంకటేశ్వరరావు(బీముడు), పటాన్ అజీజ్ ఖాన్, షేక్ ఇమాంస, కూనపురెడ్డి దామోదర్, వడ్డేశ్వరం ప్రసాద్, సత్తెనపల్లి రాజా, కామినేని త్రినాథ్, మునిపల్లి జోసఫ్, నూతక్కి అఖిల్ బాబు, ఈపూరి కోటేశ్వరరావు, నూతక్కి వివేక్, లక్ష్మణ్, కాట్రగడ్డ లక్ష్మి, కాట్రగడ్డ రాధా, షేక్ వలి, ఎర్రంశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

విశాలాంధ్ర-తాడికొండ : అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలన్నది తమ పార్టీ లక్ష్యమని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్త పర్యటన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిడుముక్కలలోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అధికారం రెండు సామాజిక వర్గాల చేతిలో బందీ అయ్యి ఉందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నది తమ ఉద్దేశమని స్పష్టంచేశారు. గ్రామంలో శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో తొలి విడత పర్యటన ఉంటుందన్నారు. నెలరోజులపాటు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జన ఔషధ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ : సొసైటీలో జన ఔషధ కేంద్రాన్ని శాసనసభ్యులు తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి, జడ్పీటీసీ మెట్ల జ్యోతి, మండల ఉపాధ్యక్షులు రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్-పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక, విధానాలను ప్రతిఘటించాలని, రైతు కార్మిక ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళగిరి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర రావు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ మోదీ, జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తున్నారని, వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసీ తదితర సంస్థలను అంబానీ, అదాని ఇతర కార్పొరేట్ కంపెనీలకు అప్పచెబుతున్నారని, కార్పొరేట్ కంపెనీలకు లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు కార్మిక లేబర్ కోడ్‌లు తెచ్చిందని మండిపడ్డారు. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేసి మరొక రూపంలో వాటిని అమలుపరచేలా చూస్తుందని, విద్యుత్ శాఖ సవరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చి, ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులన్నిటిపై జీఎస్టీ పేరుతో పన్నులు పెంచిందన్నారు. అంతేకాక పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 16న దేశవ్యాప్తంగా జరుగు గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, రైతు సంఘం సీనియర్ నాయకులు జవ్వాది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రధాని మోదీ మతం, దేవుడి పేరుతో దుర్మార్గమైన రాజకీయాలు చేస్తున్నారని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి విమర్శించారు. మంగళవారం నులకపేట ఆటో యూనియన్ ఆఫీస్ ఎదుట ప్రగతిశీల కార్మిక సమాఖ్య ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మదీయులను క్రైస్తవులను అణచివేతే ఆయుధంగా చేసుకున్నారని మండిపడ్డారు. సోదరభావంతో మెలగవలసిన ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ తన పబ్బాన్ని గడుపుకుంటున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని చేయాలని డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీను మాట్లాడుతూ పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను ప్రగతిశీల కార్మిక సమైక్య కార్మికులు ఆటో డ్రైవర్స్ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కోశాధికారి రాజశేఖర్, ఆటో యూనియన్ బాధ్యుడు షేక్ సైదా, కె.బాలు, కోటిరెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు అనుమతి ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రముఖ విద్యావేత్త, విద్యా దాత డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు విగ్రహాన్ని గుంటూరు నగరంలో పట్టాభిపురంలో గాని, ఎన్జీవో కాలనీలో గాని, కలెక్టరేట్ పరిధిలో గాని లేక ఏసీ కళాశాల పరిధిలో గాని ప్రతిష్టించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఇద్వా, చార్వాక యూత్ అసోసియేషన్, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సామాజిక వేత్త, ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొళ్ళమూడి రాజా సుందర బాబు సంయుక్త కలెక్టర్ రాజకుమారిని మంగళవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రాజ సుందరబాబు మాట్లాడుతూ రంజన్ బాబు ఏసీ కళాశాలలో పనిచేస్తూ సోషియాలజీ విభాగానికి అధిపతిగా పనిచేస్తూ కార్స్ సంస్థని స్థాపించి దాని ద్వారా పలు సాంఘిక సేవా కార్యక్రమాలు తలపెట్టారన్నారు. కార్యక్రమంలో చార్వాక యూత్ అధ్యక్షులు చెన్నం డేవిడ్ విలియమ్స్, క్రైస్తవ నాయకులు రాయపూడి మరియదాసు, ఇద్వా అధ్యక్షురాలు బేతపూడి భారతి తదితరులు ఉన్నారు.

పత్రికా రంగంలో 'నార్ల'ది ప్రత్యేక శైలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు పత్రికా రంగంలో సంపాదకుడిగా నార్ల వెంకటేశ్వరావుది ప్రత్యేకమైన శైలి అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కొనియాడారు. స్థానిక బ్రాడీపేటలో ఉన్న యూటీఎఫ్ భవన్‌లో నార్ల వెంకటేశ్వరరావు పురస్కార ప్రధానోత్సవ సభ ఆహ్వాన పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 18న సాయంత్రం 5గంటలకు స్థానిక బ్రాడీపేటలోని కొరటాల భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్-జాషువా-పూలే-పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కార ప్రధానోత్సవ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో 'భారత రాజ్యాంగం-నూతన సవాళ్లు' అనే అంశంపై వక్తలు మాట్లాడనున్నట్లు వివరించారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, కవి, జర్నలిస్ట్ బి.విల్సన్ పాల్గొన్నారు.

ఉమ్మారెడ్డిని కలిసిన అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన ఉమ్మారెడ్డి వెంకట రమణను కృష్ణనగర్‌లోని ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఇంట్లో మంగళవారం ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో...అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే జగనన్న సిద్ధం సభలకు లక్షలాదిగా హాజరై వాటిని జయప్రదం చేయడం ద్వారా తామంతా జగన్ పక్షానే నిలబడి ఉన్నామన్న వాస్తవాన్ని ప్రజలు తేల్చిచెప్పారని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని పార్టీ నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో ఒకటే మాట-ఒకటే బాటగా ముందుకు సాగి రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య, మిర్చియార్డు వైస్ చైర్మన్ షేక్ సుభాని, పార్టీ గుంటూరు క్లస్టర్-2 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన విజయ సాయి రెడ్డి తొలిసారిగా స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు జిల్లా వైసీపీ, ప్రాంతీయ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తూర్పు వైసీపీ నాయకలు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తెనాలి : కొలకలూరులో మంగళవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదంలో షేక్ మగ్బుల్ పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ వారి తరఫున వైసీపీ యంత్రాంగాన్ని అక్కడకు పంపించి 25వేల రూపాయలు, వంట సామాగ్రి సాయం చేశారు. పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు షేక్ మగ్బుల్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

అలాగే మగ్బుల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 50వేల రూపాయలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని, వారి కష్టాలను తెలుసుకొని సహాయం చేస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు దూళ్ళ నరేంద్రకుమార్, కరిముల్లా, బుజ్జి, నాగేశ్వరరావులు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వం ఒప్పందాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజులు సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సిఐటియు నాయకులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సమ్మె కాలంలో వేతనాలు, జీవో విడుదల తదితర ఒప్పందాలను ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని మంగళవారం పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకటరమణకు సిఐటియు నాయకులతో కలిసి అంగన్వాడి నాయకులు వినతిపత్రం అందించారు. ఒప్పందం ప్రకారం సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు రమేష్ బాబు, పొన్నూరు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకన, మండల కార్యదర్శి పద్మజ, మన్నవ సెక్టార్ అనురాధ దేవి, చింతలపూడి సెక్టార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

రేపు అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్ష జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చి, తీరా అధికారం వచ్చాక హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అగ్రిగోల్డ్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ మన రాష్ట్రంలో 19.52 లక్షల మందిని రూ.3865 కోట్లు, 8 రాష్ట్రాలలో 32 లక్షల మందిని రూ.6965 కోట్లు భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడితే, అగ్రిగోల్డ్ బాధితులు రోడ్డున పడితే ఏ రాజకీయ పార్టీ పట్టించుకోకపోతే, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, సీపీఐ అండదండలతో కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు సారథ్యంలో అనేక ఉద్యమాలు గత 9 సంవత్సరాల నుంచి చేసి, కొంత విజయం సాధించిన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలకు లక్షల కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మాకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలన్నారు. లేదంటే అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లతో ముఖ్యమంత్రిని గద్దెదించుతామని హెచ్చరించారు. వెంటనే న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ యాజమాన్య దోషులకు తగిన శిక్షలు పడేలా చేయాలని, ప్రతిపక్ష హోదాలో ఉండి అధికారంలోకి రావాలనుకునే మిగతా రాజకీయ పార్టీల నాయకులకు కూడా మా ఓట్లు కావాలంటే మీరు మా దీక్షా శిబిరానికి వచ్చి, ప్రమాణంతో కూడిన పూర్తి హామీ ఇవ్వటమే కాకుండా మీ మేనిఫెస్టోలో పెట్టాలని, పూర్తి న్యాయం జరిగే వరకు మా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, సీపీఐ నాయకులు ఎవ్వరికీ ఓటు వేయమంటే వారికి ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 15వ తేదీ విజయవాడ 'ధర్నా చౌక్'లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్షల్లో అగ్రిగోల్డ్ బాధితులు పెద్దసంఖ్యలో పాల్గొని మన సంఖ్యా బలం, మన ఓటింగ్ శాతం రాజకీయ నాయకులకు చూపించాలని అన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు డి.చక్రధర్ బాబు, నియోజకవర్గ కార్యదర్శి పి.కృష్ణ, కోశాధికారి గౌరీశంకర్, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, గోహార్ జానీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 15న ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామం వద్ద జరిగే వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటున్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌తో కలసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వెబ్ ఎక్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభ, గ్యాలరీలో విధులు కేటాయించిన అధికారులు వేసవి కాలం దృష్ట్యా సభకు వచ్చిన వారికి అవసరమైన మంచినీరు సిద్ధంగా ఉంచుకొని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లు చక్కగా చేయాలన్నారు. వాలంటీర్లు గంట ముందుగానే గ్యాలరీలకు చేరుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశ మందిరం నుంచి సంయుక్త కలెక్టర్ రాజకుమారి, డీఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ స్వాతి పాల్గొన్నారు.

పసుపు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజి రైతులకు వెంటనే మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజి అగ్ని బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ మంగళవారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత ప్రతినిధికి మెమోరాండం అందజేశారు. బాండ్లు ఇవ్వని పేమెంట్ స్లిప్పులపైన లాట్‌నెంబరు, బ్లాక్ నెంబరు వ్రాసి ఇచ్చిన రశీదులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. స్టోరేజ్‌లో 700మందికిపైగా నిలువ పెట్టుకొన్న పంట అగ్నిపాలైన సంగతి తెలిసిన విషయమే. ఈ నష్టపోయిన రైతులలో గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కడప, కృష్ణ, యన్‌టిఆర్, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన రైతులు ఇబ్బందులపాలవుతున్నారని బాధామయ జీవితం గడుపుతున్నారని అందుకు వెంటనే ప్రభుత్వం త్వరితగతిన నష్ట పరిహారం చెల్లించాలని తెలిపారు. ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఎపిరైతు సంఘం జిల్లా నాయకులు సిపి శివం, జిల్లా కౌలురైతు సంఘ అధ్యక్షులు కె.విఠల్‌రెడ్డి, చందు సత్యనారాయణ, బొల్లిముంత రామారావు, వై.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రేడియో దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం మనమూ పాడుదాం! రండి! బృంద సభ్యుల ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాటక రచయిత కావూరి సత్యన్నారాయణ మాట్లా డుతూ సజీవ స్వరం రేడియో అన్నారు. రేడియో అనేక ఆటుపోట్లు, అవరోధాల నడుమ ఇంకా సజీవంగానే ఉన్నదని చెప్పారు. ప్రధాని మోదీ 'మన్‌కీ బాత్' పేరున ప్రజలను తన భావాలను పంచుకునేందుకు రేడియోను వాహకంగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ప్రముఖ మాధ్యమాల విశ్లేషకులు వీవీ రావ్ మాట్లాడుతూ ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అద్దంకి మన్నార్, ప్రాంతీయ వార్తలు చదువుతున్నది సురమౌళి అన్న మాటలు ఎప్పటికీ మర్చి పోలేమన్నారు. కొండా శివరామిరెడ్డి, సాయిబాబు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: AT GUNTUR
Dispute No. 24 / 2023
Between:
M/s.AUDIRAM CHIT FUNDS PVT. LTD., Guntur, rep. by its Foreman ....Disputant
and
Bandi Venkata Krishna Reddy & Others. ....Opponents
Opp.-3:Mr.Chatragadda Sudhakar, S/o. Babu Rao Residing at D.No.36-9/1-8/3, Nehru Nagar, Mogalraj Puram, Vijayawada, Krishna Dt.
Opp.-5: Mr. Sk.Karimulla, S/o.Hameed ,Residing at D.No.26-20-37/A,11th Lane, A.T.Agraharam, Guntur, Guntur Dt.
Please take notice that the above dispute is filed against Opp.-3 and Opp.-5 of you and others for recovery of rates **Rs.3,24,755/-**(Rs.Three Lakhs Twenty Four Thousand Seven Hundred Fifty five Only) and the same is posted on **20-02-2024** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10.30** A.M. Either in person or through an Advocate. If you fail on that day the matter will be herard and dicided exparty basis on the material available.
(By order of the Deputy Registrar of Chits).
M/s. Audiram Chit Funds Pvt. Ltd., Guntur.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: AT GUNTUR
Dispute No. 22 / 2023
Between:
M/s.AUDIRAM CHIT FUNDS PVT. LTD., Guntur, rep. by its Foreman ....Disputant
and
Gndlaparthi Venkata Narayana Reddy & others. ....Opponents
Opp.-4:Mr.Saginala Venkateswarlu S/o.Yedu Kondalu, R/o.D.No.26-42-95, SF-2 P.V.R Residency, A.T.Agraharam, 0 Line, Guntur, Guntur Dt.
Opp.-5: Mr.Addanki Hari Krishna, S/o. Nageswara Rao, R/o. Flat No.401, Ratna Residency, Annapurna Nagar, Sainadh Colony, Guntur, Guntur Dt.
Please take notice that the above dispute is filed against Opp.-4 and Opp.-5 of you and others for recovery of rates **Rs.5,63,180/-**(Rs.Five Lakhs Sixty Three Thousand One Hundred Eighty Only) and the same is posted on **20-02-2024** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10.30** A.M. Either in person or through an Advocate. If you fail on that day the matter will be herard and decided exparty basis on the material available.
(By order of the Deputy Registrar of Chits).
M/s. Audiram Chit Funds Pvt. Ltd., Guntur

సీఆర్ నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. చంద్ర రాజే శ్వరరావు నగర్ బ్లాక్ కార్యదర్శుల సమావేశం మంగళవారం జరిగింది. మాల్యాద్రి మాట్లాడుతూ ప్రగతి నగర్‌లో సీపీఐ పోరాట ఫలితంగా విద్యుత్, రోడ్లు, కాలువలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు. అలాగే పల్స్ సర్వే నిర్వహించారని, ఓట్లు సాధించుకోగ లిగామని చెప్పారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా సుమారు 3000 మరుగుదొడ్లు నిర్మించుకోగలిగామని అన్నా రు. కానీ నూతనంగా ఏర్పడిన నగరపాలక సంస్థ పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. వెంటనే మెయిన్ రోడ్డు, అలాగే సైడ్ రోడ్డు, కాలువలు నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. మెయిన్ రోడ్డుకు సంబంధించి గత ఎంపీ కాలంలోనే శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవానాయక్, గుమ్మా పాపారావు, బోసు, బాబు, హుస్సేన్ బీ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో జోన్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి

విశాలాంధ్ర-గుంటూరు : పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వర్ రెడ్డి గుంటూరులోని పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెనాలి పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించి ఒకటి, మూడవ తరగతి విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం, రాయడం వచ్చే విధంగా ఉండాలని, పాఠశాలల్లో విద్యాబోధన ఐఎఫ్‌బీ ప్యానల్స్ ఉపయోగించి చేయాలని సూచించారు. ముఖ్యంగా జోన్-3 పరిధిలోని పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మండల విద్యాశాఖధికారులందరూ సమిష్టి కృషితో విద్యాభివృద్ధిలో జోన్‌ను ప్రథమ స్థానం ఉండేలాగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఉప విద్యాశాఖ అధికారి ఎం.నిర్మల, వివిధ మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో గిరిజనుల అభివృద్ధి వెనక్కి

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ పాలనలో గిరిజనుల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని టీడీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ ఆరోపించారు. ఒక్కసారి అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గిరిజనుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గిరిజనుల ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాల్లా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే పదవులు అధికారం నిల్ అన్నారు. గిరిజనులపై అత్యాచారాలు దాడులు చేసి అంబేద్కర్ విగ్రహం పెడితే పాపాలు పోతాయా అంటూ నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిర్వీర్యం చేసిన జగన్‌కు రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులనే గిరిజనులు అడుగుతున్నారని ఇసుక అక్రమ వ్యాపారంలో వాటాలు అడగలేదని రిషికొండలో రెండు సెంట్లు భూమి అడగలేదన్నారు.

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని...

విశాలాంధ్ర-తాడికొండ : అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని పెట్రోల్ పోసి నిప్పంటించి బాలికను హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. తాడికొండ సీఐ ప్రభాకర్ వివరాల ప్రకారం కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన కొణతాల సిద్ధార్థ హైదరాబాదులో కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. అదే హైదరాబాద్ లాల్‌గూడకు చెందిన జనగాల స్వప్నకు పరిచయం ఏర్పడింది. కొంతకాలంగా ఇద్దరి మధ్య అక్రమ సంబంధం కొనసాగుతుంది. అప్పటికే స్వప్నకు ఐదు సంవత్సరాల పాప ఉంది. బతుకుతెరువు నిమిత్తం 25 రోజుల క్రితం వారు బండారుపల్లి వచ్చారు. పొలాల్లో గుడారం ఏర్పరచుకొని మిరపకాయలకు వెళ్లుతున్నారు. తమ అక్రమ సంబంధానికి పాప అడ్డుగా ఉందని భావించి అడ్డు తొలగించుకునేందుకు పథకం రచించారు. గ్రామ శివారులోని రైలు కట్ట వద్ద పాపను చంపి పెట్రోల్ పోసి తగలబెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

అధునాతన రాట్నాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 10వ విడతలో మంగళగిరి పట్టణంలోని 8, 19, 21, 22, 26 వార్డులకు చెందిన 50 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. రాట్నాలు అందుకున్న మహిళలు లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధుల బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

బడ్డీ కొట్టు వితరణ

విశాలాంధ్ర-మంగళగిరి : చిరు వ్యాపారులకు ఆర్థిక సహకారం అందించడంతో పాటు వ్యాపారాలు చేసుకునేందుకు సహాయ సహకారాలు అందించడంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ముందుంటారని పెదవడ్లపూడి గ్రామ చిరు వ్యాపారులు కొనియాడారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో మంగళవారం చిరు వ్యాపారి షేక్ మస్తాన్ వలీ అనే వ్యక్తికి బడ్డీ కొట్టును అందజేశారు. తమ జీవనోపాధికి తోడ్పాటు నందించిన నారా లోకేష్, జవ్వాది కిరణ్ చంద్‌కి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, మస్తాన్ వలీ కుటుంబం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, షేక్ అమీర్ బెగ్, శరణు విష్ణు, షేక్ సర్వర్, మొగల్ లాలబెగ్, జవ్వాది రామారావు, కటారి శ్రీను, షేక్ మీరా ఉస్సేన్, భావన బాబు, షేక్ భాషా, మీరా, అన్నే వెంకటేశ్వరరావు, షేక్ చాని, చంద్ర, గోపీ పాల్గొన్నారు.

KATURI COLLEGE OF NURSING
Katuri Nagar, Chinnakondrupadu, GUNTUR-522 019.
Email: katuri.nursing@gmail.com
M.Sc(N)-(OBG, CHN only) Management quota seats available for the year 2023-24.
For details Contact :
9121693995,9440261076

దస్తావేజు పోయినది
గుంటూరు సిటీ, రాజేంద్రనగర్ 2వ లైను, యాగంటి కోర్ట్, థర్డ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 302రు కాపురస్తులు లేటు **కావూరి అచ్యుత రామయ్య గారి భార్య కావూరి అనసూయాదేవి (సెల్: 99489 65948)** అను నేను నా పేరిటకు గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.**6994/2008** ఒరిజినల్‌ను ది.**22-12-2023**న ఒక కవరులో పెట్టుకుని లాడ్జిసెంటర్ నుండి గుంటూరు పశ్చిమ తహశీల్దారు కార్యాలయమునకు ఆటోలో వస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యునిగా అనంతరామయ్య

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా ఎస్టీయూ నూతన కార్యవర్గంలో దుర్గి మండలం నుంచి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యునిగా దుర్గి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జీసీహెచ్ అనంతరామయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దుర్గి మండల ఎస్టీయూ శాఖ వారికి అభినందనలు తెలియజేస్తూ. ప్రభుత్వం జరిపిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ కేవలం కాలయాపన చేసే విధానంగా ఉందన్నారు. ఉద్యోగులకు రావలసిన పీఆర్సీ, డీఏ, సరండర్ లీవు బకాయిలు, సీపీఎస్ రద్దు తదితర సమస్యలపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదన్నారు. ఏపీ జేఏసీ ఉద్యమంలో భాగంగా 14 నుంచి ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు నభీసాహెబ్, కటకం అపర్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ యర్రం ఏడుకొండలు, ఆర్థిక కార్యదర్శి బూసాని శ్రీనివాసరావు, నూతన రాష్ట్ర కౌన్సిలర్ అనంతరామయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా గుప్తా బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిషత్ కార్యాలయ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా జీఎల్ఎన్ గుప్తా మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. దుర్గి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న ఆయనకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమిస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గుప్తాకు ఎంపీపీ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది స్వాగతం పలికి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ పరిపాలనలో మండలం ప్రగతి పథంలో ఉండాలని సూచించారు.ఏఓ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, సెక్రటరీ హాఫీజుద్దీన్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

17న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ఈ నెల 17న జరగనున్న సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని పురస్కరించుకుని విజయపురిసౌత్ లోని బయ్యారం సమీపంలో సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కె.పాండు నాయక్ తెలిపారు. మంగళవారం పాండు నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ కు చెందిన అపోలో రిచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కృష్ణ ప్రసాద్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మాచర్ల: ఉద్యోగ రీత్యా విదేశాలకు వెళ్లిన ఎన్.ఆర్.ఐ కృష్ణ ప్రసాద్ పేద విద్యార్థులు, అనాధలకు తన వంతు సహాయ సహకారాలు అందించటం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ దేరంగుల వెంకట దాసు అన్నారు. కమిషనర్ వెంకట దాసు మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ మనవడు పుట్టినరోజు సందర్భంగా మాచర్ల సూర్య కిరణ్ దివ్యాంగుల పాఠశాలలో, వివేకానంద అనాథాశ్రమంలో మంగళవారం పలువురు దివ్యాంగులకు, అన్నదానం చేయటం ఎంతో హర్షణీయమన్నారు. కృష్ణ ప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకొని సేవలందిం చేందుకు పలువురు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య కిరణ్ దివ్యాంగుల పాఠశాల డైరెక్టర్ జనార్దన రాణి, రామకృష్ణ సేవాసమితి సభ్యులు మెట్టు గోవిందారెడ్డి, టీచర్లు విజయలక్ష్మి దుర్గ, జ్ఞానమ్మ, సుల్తానా, ఫని, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: సీనియర్ న్యాయవాది ఏజీపీ ఎంఎన్ ప్రసాద్ 59వ జన్మదిన వేడుకలను స్థానిక న్యాయవాద సంఘ కార్యాలయంలో బార్ సోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి, కార్యదర్శి కొత్తకోట హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. ముందుగా న్యాయవాది ప్రసాద్‌కు పూలమాలలు, దుశ్శాలువలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని న్యాయవాద గుమస్తాలకు ఏజీపి ఎం.ఎన్ ప్రసాద్ కోర్టు ఆవరణలో న్యాయవాద గుమస్తాలు కోర్టు సంబంధిత వ్రాత పనులు నిర్వహించడానికి బెంచీలు బల్లలు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి.జే లూకా, కే.చెన్నకేశవరెడ్డి. ఎం.ఎలీషా బాబు, జెట్టి తిరుపతి రావు, ఎన్వి అప్పారావు, గరికపాటి సురేష్ కుమార్, అశోకు నీలం శేఖర్ బాబు, దుగ్గిపోగు విజయ్, చంటి, రామాంజనేయరెడ్డి, అమ్మిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, దూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలువాయి జంక్షన్‌లో హోమం

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని పాలువాయి జంక్షన్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉత్సవాలు జరిగాయి. నవగ్రహ దోష పరిహారం కోసం గ్రామం, గణపతి, సుబ్రమణ్య స్వామి వార్లకు అభిషేకాలు, ఆంజనేయస్వామికి ఆకుపూజ, అష్టోత్తరశతనామపూజ, పూర్ణాహుతి వేడుకలు భక్తుల సమక్షంలో కన్నులపండువగా చేశారు. వేడుకలలో సాయిసుందర శాస్త్రి, చెన్నకేశవులు, వెంకట రమణమూర్తి సత్యనారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలని జేసీ లా కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు అన్నారు. ఆయా క్రీడలలో ప్రతిభ చూపిన లా కళాశాల విద్యార్థి, మాజీ సైనికుడు రెడ్డి శ్రీనివాస వరప్రసాద్‌ను మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించారు. వరప్రసాద్ జనవరి 6, 7 తేదీలలో విశాఖపట్టణం రైల్వే క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. అదేవిధంగా ఈ నెల 8 నుంచి 11 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ క్రీడాకారుల ఛాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్ర క్రీడాకారుల జట్టును కవాతు ప్రదర్శనలో నడిపించినందుకు ద్వితీయ బహుమతిని, డిస్క్ త్రోలో సిల్వర్ పతకాన్ని సాధించడంతో విద్యార్థుల సహకారంతో ఆయనను సన్మానించారు. కాలేజీ ఫ్యాకల్టీ బాను ప్రియ, శిరీష, వెంకట స్వామి, రఘురాంలు వరప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు బిషాన్త్, సాయి, వెంకట్, శబరీష్, విజేష్, సుకుమార్, యుగంధర్, కిరణ్, బంసి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా కార్యవర్గానికి సత్తెనపల్లి నుంచి నలుగురు ఎంపిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యవర్గంలో సత్తెనపల్లి నుంచి నలుగురు ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన జిల్లా ఎస్టీయూ కార్యవర్గ ఎన్నికలలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎస్ఎం సుభాని, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్కే సుభాని(సుబ్బు), జిల్లా ఉపాధ్యక్షులుగా పి.నాగవేణు, జిల్లా కార్యదర్శిగా కె.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికపట్ల ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు ఎస్ఎం రహమాన్, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పారావు, పి.వెంకయ్య, ఎం.వెంకటేశ్వర్లు, టి.రాజు, టి.సాల్మన్ రాజు, చిన్న సుభాని, నాగరాజు, తులసీదాసు, వేపూరి వెంకటేశ్వర్లు, సుధీర్, పీటర్ పాల్, అచ్చయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

గ్రామీణ బంద్ జయప్రదం చేయాలి..

మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం బంద్ జయప్రదం కోరుతూ ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ఎన్నికల హామీలు విస్మరించా రన్నారు. అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతు పంటకు రెట్టింపు గిట్టుబాటు ధర కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు చేస్తామని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గిస్తామని, ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తామని, విశాఖ రైల్వే జోన్ ఇస్తామని, కడప స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, ఉపాధి హామీని పెంచుతామని ఈ విధంగా అనేక హామీలు ఇచ్చి తుంగలో తొక్కి ప్రజలకు పంగనామం పెట్టారని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు అనేక రెట్లు పెంచారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని బిజెపి చెప్పినట్లుగా విదేశాల్లో ఉన్న బ్లాక్ మనీ తెచ్చి ఈ దేశంలో ఎవరి ఖాతాలో డబ్బు వేయలేదని, రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే మూడు నల్ల చట్టాలను తెచ్చి వారిని మోసగించాలని చూస్తే అది పసిగట్టిన రైతాంగం సంవత్సరం పాటు పోరాడి ఆ రైతు చట్టాలను తిప్పి కొట్టారని, కేంద్రం రైతులతో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న బిజెపి విధానాలను ఎండగడుతూ రైతాంగం గ్రామీణ బంద్ చేయాలని కార్మికులు పారిశ్రామిక సమ్మెను నిర్వహించాలని దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కావున ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, రైతు నాయకులు ముని వెంకటేశ్వర్లు, ఏఐసీసీ టీయూ నాయకులు గందూరి ఫిరోజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరునాళ్ల విజయవంతం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: కోటప్పకొండలో మార్చి 8వ తేదీన మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జరిగే తిరుణాల మహోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతోటి కోరారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్షలాదిమంది భక్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు సహకరించేందుకు కోటప్పకొండలో ఏర్పాట్లపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ప్రోటో కాల్ అధికారులు, వీఐపీల దర్శనాలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోటప్పకొండకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సమయానికి తిరిగి వెళ్లగలిగితే తిరుణాల విజయవంతమైనట్లేనని అన్నారు. కొండ పైన, దిగువన సెల్ ఫోన్లు పనిచేయవని, పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు వాకి టాకీలను ఉపయోగించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ వారు తగినన్ని బస్సులు నడపాలని సూచించారు. క్యూలైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, వంశ పారంపర్య ధర్మకర్త జమిందార్ రామ కృష్ణ బహదూర్, డిఎఫ్ఓ రామచంద్రరావు, ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

10 లక్షల నిరుద్యోగులకు జగన్ మోసం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేసేందుకు సీఎం జగన్ రెడ్డి దగా డీఎస్సీని విడుదల చేయటం దుర్మార్గమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్, స్తూపం సెంటర్ నుండి నరసరావుపేట రోడ్డు నందుగల అంబేద్కర్ విగ్రహంవరకు నిరసన చేపట్టారు. ర్యాలీకి జీవీ ఆంజనేయులు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే నాలుగేళ్లుగా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని వైసీపీ ప్రభుత్వం నేడు 6100 ఉపాధ్యాయ పోస్టులకు ఎన్నికల ముందు డీఎస్సీ ఇవ్వటం ముమ్మాటికీ మోసమే అన్నారు. చాలామంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని అర్ధాకలితో మగ్గుతుంటే దుర్మార్గపు ప్రభుత్వం దగా చేసిందన్నారు. 24 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ఇస్తుందని ఆశించిన నిరుద్యోగుల ఆశను ఈ ప్రభుత్వం అడియాసలు చేసిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మ బలిసిన జగన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువతను నట్టేట ముంచారని విమర్శించారు. టీడీపీ పాలనలో చంద్రబాబు నాయుడు లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని వివరించారు. నిరుద్యోగులకు జాబు రావాలంటే టీడీపీ, జనసేన సంయుక్త ప్రభుత్వం ద్వారా బాబు రావాల్సిందేనని తెలిపారు. యువతే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో వికలించి గద్దె దించటం ఖాయమని అన్నారు. కల్తీ మద్యం, గంజాయి, ఇసుక, మట్టి అమ్ముకుంటూ జగన్ రెడ్డి వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం ద్వారా 35 లక్షల మంది అనారోగ్య పాలై, 5200 మంది కల్తీ మద్యంతో ప్రాణాలు కోల్పోయారని వివరించారు. కార్యక్రమంలో బోడేపూడి శంకర్ వినుకొండ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాస్, జానీ, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వీరగంధం ఆనంద్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చింత గంగయ్య, జిమ్ జానీ, సాహెబా, పల్నాడు జిల్లా తెలుగు విద్యార్థి అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, వినుకొండ పట్టణ, ఐదు మండలాల తెలుగు యువత అధ్యక్షులు తోమాటికాశీశ్వర్ రావు, గోనుగుంట్ల ధనుంజయరావు, బొల్లా సుబ్బారావు, ఎంకే రెడ్డి, నిమ్మకాయల బాబురావు, మేడ అశోక్, మేదరమెట్ల అనీల్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరీం టౌన్ అధ్యక్షుడు కాజా, సాయి, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్ కుమార్, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు. నాయకులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల మురళీకృష్ణ యాదవ్ గంగినేని రాఘవ దబ్బా సుభాని, సిద్దారపు ఫరీదు, పాల్గొన్నారు.

పౌర హక్కుల సంఘం మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట: పౌర హక్కుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా 20వ మహాసభలను మంగళగిరి సీపీఐ ఆఫీసులో ఈనెల 18వ తేదీన జరుగనున్నదని, ఈ సభలను జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరావు పిలుపునిచ్చారు. నరసరావుపేట ఎన్జీవో హోంలో మంగళవారం పౌర హక్కుల సంఘం గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం 50 ఏళ్లకు పైగా పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతుందని, ఈ క్రమంలో ఆరుగురు అమరులయ్యారని, పౌర హక్కుల సంఘం ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా రాజ్యం చేస్తున్న హింసను తీవ్రంగా ఎండ కడుతుందని, పౌర హక్కులు కాపాడటం కోసం పోరాడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, విప్లవ రచయిత ఎన్.రవి ఇళ్లపై ఎన్ఐఏ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో కూడా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అయిన చిట్టిబాబు, చిలుకా చంద్రశేఖర్ ఇళ్లపై దాడి చేశారని, అనేకమంది ప్రజాసంఘాల నాయకులపై, మహిళా సంఘాలపై ఉప కేసులు నమోదు చేసి, ఎన్ఐఏ దాడిలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎం నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జి. రామకృష్ణ, భారత బచావో జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్, భారత బచావో గుంటూరు కృష్ణా జిల్లాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా నవజ్యోతి, పీకే ఎస్ నాయకులు కంబాల ఏడుకొండలు, ఎస్ సాంబయ్య, కేఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.కృష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి రంగయ్య, సిఐటియు నాయకులు షేక్ శిలారు, ఎంఐఎం పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ ధరియావలి, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వినుకొండ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు తప్పని మంచినీటి కష్టాలు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజలకు మంచినీరు అందించడంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, గుంటూరు నగరపాలక సంస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. మంచినీరు కలుషితమై ప్రజలు డయేరియా బారిన పడుతుంటే అధికారులకు, వైసీపీ ప్రజాప్రతినిధులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. గడచిన పదిరోజుల్లో కలుషిత మంచినీరు తాగి ఇద్దరు మరణించగా, అనారోగ్యంతో వేలమంది ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. కలుషిత నీరు తాగి పేదలు చనిపోతుంటే ముఖ్యమంత్రి తనకు సంబంధం లేదన్నట్టు నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్లో ఇన్స్పైర్ జిల్లా వైద్య విజ్ఞానిక ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాల్య దశ నుంచి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, శాస్త్రీయ వైఖరితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కార మార్గం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా, నూతన అంశాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలను, పాఠశాల విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకు వచ్చిందని, వినూత్నమైన విషయాలను చేర్చిందన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఎఫ్ జ్యూరీ మెంబర్ డాక్టర్ మహిమ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సెంట్రల్ స్కూల్ సిస్టర్ విక్టోరియా సైన్స్ ఆఫీసర్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజ్ఞాన్ ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు : జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం చేబ్రోలు, గుంటూరులోని విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలల విద్యార్థులతో ఆయన అభినందన సభ నిర్వహించారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జె.మోహనరావు, మహిళా కళాశాల ప్రిన్సిపల్ వై.వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన ఐ.హనీత్(99.67), ఎం.స్నేహ(99.46), రోహన్(98.48), కె.లీలావతి(98.30), బి.యోగ విజయ్ కుమార్(98.07), ఎస్.వెంకట గాయత్రి(96.32), ఏ.దీపిక(95.78), టి.సంజయ్ తేజ(94.71), పి.గౌతమ్(94.61), ఎం.నాగసాయి ప్రకాష్(93.66), వి.అభిరామ్(93.57), నాగ మానస(93.56), ఎ.చంద్రిక(93.07), ఏ.థాఫిల్(93.50), జి.వైశాలి(92.76), సి.రేవంత్(92.11), జి.పుల్లారెడ్డి(92.05), వి.నందిని (91.60), వై.నాగకార్తికేయ(90.96) పర్సంటైల్‌తో ప్రభంజనం సృష్టించారన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడించారు.

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు జీవో రూపంలో విడుదల చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం సీపీఐ కార్యాలయం వద్ద నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు సమ్మె చేయగా ప్రభుత్వం చర్చలకు పిలిచి రూ.21 వేలకు జీతం పెంచుతున్నామని చెప్పి ఇప్పటివరకు ఉత్తర్వులు విడుదల చేయలేదన్నారు. పండుగ అలవెన్సు రూ.వెయ్యి ఇస్తామని జీవో విడుదల చేసి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఒప్పుకున్న విధంగా సమస్యలు పరిష్కరించకపోతే దశల వారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించి రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదన్నారు. చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో ధ్వంసమైన పుష్‌కార్టుల స్థానంలో కొత్తవి పుష్‌కార్టులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మె జయప్రదానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు బొంతా భగత్‌సింగ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.చెంచయ్య, బి.చినయోగయ్య, పి.చిన పోలయ్య, కొమరగిరి ఏడుకొండలు, ఆవుల పోతురాజు, వై.నాగేంద్రబాబు, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మేనేజర్ నగినాకు వినతి పత్రం అందజేశారు.

జగనన్న రీసర్వే అస్తవ్యస్తం

చనిపోయిన వ్యక్తులపై పాసు పుస్తకాలు

ఒకరి పొలం మరొకరికి నమోదు

విశాలాంధ్ర-శావల్యాపురం: భూవివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేలో అధికారుల నిర్లక్ష్యంతో సమస్యల పరిష్కారం కానిది పోగా కొత్త సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. మండలంలోని పిచికలపాలెం గ్రామానికి చెందిన నడింపల్లి నాగేశ్వరరావుకు సర్వేనెంబర్ 191లో 0.74సెంట్లు పొలం ఉండగా రీసర్వే అధికారులు భూమిని కొలిచి ఆయన పేరుమీదే 9(2) నోటీసులు జారీ చేశారు. ఆయన తండ్రి నడింపల్లి సుబ్బరాయుడు చనిపోగా ఆయన పేరుతో 304-ఏ సర్వే నెంబర్‌లో ఉన్న 0.84సెంట్లు భూమి ఉండగా భార్య నాగరత్నం పేరుతో 9(2) పత్రాన్ని నాగరత్నంకు జారీ చేశారు. తీరా పాసుపుస్తకాలిచ్చే సమయానికి కొడుకు నాగేశ్వర్‌రావు పొలాన్ని కూడా చనిపోయిన ఆయన తండ్రి సుబ్బరాయుడు పేరుతో నమోదు చేసి పాసుపుస్తకం ఇచ్చారు. నాగేశ్వరరావు తనకున్న పొలాన్ని బ్యాంక్ పెట్టి రుణాన్ని తీసుకొన్నాడు. ఈ ఏడాది పంటలు సక్రమంగా లేకపోవడంతో మార్చి నెలాఖరుకు వడ్డీ వరకు చెల్లించి రుణాన్ని రెన్యువల్ చేసుకోవాలనుకొన్నాడు.
తన పేరుపేరున పొలం లేకపోవ డంతో ఎలా రెన్యూవల్ చేసుకోవాలో అర్థంకాక నాగేశ్వర రావు వీఆర్వో అమలను కలసి అడగగా తహసీల్దార్‌ని కలసి దరఖాస్తు చేసుకొంటే సవరణ చేస్తామని చెప్ప దంతో బాదితుడు సవరణ జరిగేది ఎప్పుడు తన బ్యాంకు రుణాన్ని ఎప్పుడు రెన్యూవల్ చేసుకోవాలో తెలియక బాధితుడు అవేదన వ్యక్తం చేశాడు. ఇవే కాక మండలం లో ఇంకా చాలా ఉన్నాయి. దీన్నిబట్టి రీసర్వేలో అధికా రులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థమవుతుంది. అధికారులు తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రీసర్వేలో జరిగిన పొరపాట్లును వెంటనే సవరణ చేసి బాదితులందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఇంటింటికి సీపీఐ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-క్రోసూరు : సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా మండల కేంద్రమైన క్రోసూరు ఎస్సీ కాలనీలో మంగళవారం నిధి సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు భైరాపట్నం రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ నగరంలోని ప్రజలు స్పందించి ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా మీ వద్దకు వచ్చే మా కార్యకర్తలకు ఉద్యమ నిధిని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. పార్టీ నిధి ఇవ్వడం ద్వారా రాబోయే కాలంలో బలమైన ఉద్యమాల నిర్మాణానికి సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో భాగస్వాములు కావాల్సిందిగా కోరారు. అలాగే సీపీఐ పోరాట ఫలితంగా ఈ నగరంలో అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం కోసం చేయవలసిన పోరాటాలకు మీ మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ పోరాట దీక్ష జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దుర్గి : విజయవాడ ధర్నా చౌక్‌లో ఈ నెల 15వ తేదీన జరిగే అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్షను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధుసూధనరావు కోరారు. రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు జరిగే న్యాయ పోరాట దీక్షలో అగ్రిగోల్డ్ బాధితులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన మంగళవారం పిలుపునిచ్చారు.

16న సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గురజాల : ఈ నెల 16వ తేదీన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికులకు ప్రశ్నించే హక్కు లేకుండా చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్‌లను రద్దుచేసి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీని త్వరితగతిన నిర్మించాలని, కార్మికులకు పనిభద్రత కల్పించాలన్నారు. ఈ సమ్మెను రైతులు, కార్మికులు, వివిధ ప్రజా సంఘాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమర వెంకటరావు, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ జయప్రదం కోరుతూ ప్రచారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతన్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావల్సిన అవసరం ఉందని, 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 16న నిర్వహించే బంద్ సందర్భంగా వీరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం రూ.600 చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16 దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో స్వచ్ఛందంగా రైతులు, కార్మికులందరూ పాల్గొ నడం ద్వారా మోదీ కార్పొరేట్ అనుకూల, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించేందుకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వై.రాధాకృష్ణ, రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సీఐ టీయూ మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఈ నెల 15న విజయవాడ ధర్నా చౌక్‌లో అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్ష జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోరారు. మంగళవారం సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, పార్టీ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలసి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో చిన్న మదుపుదారులు అందరికీ న్యాయం చేస్తానని, ఆరు నెలల్లో బాధితులందరికీ పూర్తిన్యాయం చేస్తానని తన పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో ప్రతీ నియోజకవర్గంలో మాట ఇచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మంది బాధిత కుటుంబాలతో ఓట్లు వేయించుకొని గద్దనెక్కారని, ఐదు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులకు ఎటువంటి న్యాయం జరగకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటి వరకు రూ.906 కోట్లు మాత్రమే రూ.20 వేలు చెల్లించిన బాధితులకు నగదు జమచేశారని, ఇంకా రూ.3,080 కోట్లు మరో 20 లక్షల మందికి అందవలసి ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలియపరచడం కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించే ఒకరోజు పోరాట ధీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, ఏపీ మహిళా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, భగత్ సింగ్, అగ్రిగోల్డ్ అసోసియేషన్ సభ్యులు బి.హనుమంతరావు, డి.కోటేశ్వరరావు, ఆదిశేషమ్మ, పవన్‌కుమార్, వై.సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రక్షణ చట్టం తెస్తాం

విశాలాంధ్ర-తుళ్ళూరు: బీసీలకు రక్షణ చట్టం తెస్తామని మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. టిడిపి అధికారం లోకి రాగానే బిసి రక్షణ చట్టం తీసుకు రావడం జరుగుతుందన్నారు. బిసిల ప్రయోజనాలకు వైసిపి ప్రభుత్వం తిలోదకాలిచ్చిందని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి రాజధాని ప్రాంతం తుళ్లూరులో జరిగిన 'జయహో బిసి' కార్యక్రమం జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బిసిలకు చెందిన 32 పథకాలను నిలిపివేసిందని అన్నారు. టిడిపి హయాంలో బిసి సబ్ ప్లాన్ పేరిట రూ.32 కోట్లతో పలు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. 27 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా వైసిపి ప్రభుత్వం బిసి యువత కు ఉద్యోగాలు లేకుండా చేసిందన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపిని ఓడించి తీరాల్చిన ఆవశ్యకతను బిసిలు మరువవద్దన్నారు. కార్యక్రమంలో బిసి సంఘం, జన సేన నాయకులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి బా పూలే, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.